31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 14 మార్చి 2026 పేజీలు : 8

# గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై సర్కార్ ప్రత్యేక దృష్టి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 4 గురు గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 20 లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. జగిత్యాల పట్టణ రూరల్ అర్బన్ మండలానికి చెందిన 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు -2లో

# గ్యాస్ కొరతతో సామాన్యుడిపై తీవ్ర ప్రభావం

**-యుద్ధం వల్ల గల్ఫ్ కుటుంబాల్లో ఆందోళన**
**-యుద్ధం ఆపేందుకు కేంద్రం ప్రయత్నం చేయాలి.**
**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా గ్యాస్ కొరత సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అమెరికా సామ్రాజ్య వాదంతో ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై యుద్ధం చేస్తుండడంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచంపై పడుతోందన్నారు. అమెరికా శాంతి కాముక దేశంగా అభివర్ణించుకుంటూ మరో దేశం పై దాడి చేయడం సరికాదన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత్ పూర్తిగా పాకిస్తాన్ పై పట్టు సాధించే సమయంలో పాకిస్తాన్ కు అండగా అమెరికా ఇండియా పై ఒత్తిడి చేసి, నిలిపి వేసేలా చేసిందన్నారు. ఐక్యరాజ్య సమితి యుద్ధం నిలిపివేసేందుకు ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్ ల పై ఇరాన్ దాడి చేయడంతో ఆ ప్రభావం భారతీయులపై కూడా పడుతోందన్నారు. క్రూడాయిల్ ధర పెరగడంతో వాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్ గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాలపై పడుతోందన్నారు. ముఖ్యంగా సామాన్యుడిపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొరత రాకుండా, అందుబాటులో ఉండేలా..చర్యలు చేపడుతున్న రానున్న రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. యుద్ధం అనంతరం ఊహించిన దాని కన్న ఎన్నో రెట్లు యుద్ధ ప్రభావం ఉంటుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాల్లో లక్షల్లో ఉన్నారని, వారి క్షేమంపై ఇక్కడ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. యుద్ధ నివారణకు భారత్ తన వంతు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారుల పై పడకుండా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందజేస్తున్న తరుణంలో సీ ఏం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, వినియోగదారులకు అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. 2005 లో సిలిండర్ ధర 50 పెరిగినప్పుడు పెంపు భారం వినియోగదారులపై పడకుండ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.50 భరించిందన్నారు. 500 లకే సిలిండర్ పథకంలో భాగంగా పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారులపై పడకుండ అందజేయాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద కొంత రాయితీ కల్పిస్తోందని, గ్యాస్ ధర పెంపు భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం ను కోరారు. ప్రపంచంలోని ముస్లింలకు పవిత్ర మాసం అయిన రంజాన్ మాసంలో యుద్ధం నిలిచిపోయేలా శాంతిని కోరుకునే దేశంగా కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపేందుకు పార్లమెంట్ లో తీర్మానం చేసి, యుద్ధం ఆపేందుకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రధాని కి విజ్ఞప్తి చేశారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద
# పటిష్ట బందోబస్తు

**-సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు**
**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు, నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## మంథని మున్సిపాలిటీని అభివృద్ధిలో
# అగ్రగామిగా నిలుపుదాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని)** మార్చి 13. మంథని మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుదామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశములో ముఖ్య అతిధిగా మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంథని మున్సిపాలిటీలో నూతనముగా ఎన్నికైన పాలక వర్గ సభ్యుల మొదటి సాధారణ సమావేశమునకు మంత్రి రాష్ట్ర ఐటి, పరిశ్ర మలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొనడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీని వాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ మనో హర్ నిర్వహించిన సాధారణ సమావేశములో పాలక వర్గ సభ్యులకు మంథని పట్టణ అభివృద్ధి పనుల గురించి దిశ - నిర్దేశ్యము చేశారు. వార్డుల వారిగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వారి సలహాలు సూచనలతో ప్రణాళిక తయారు చేసి వార్డుల యందు సమస్యలను పరిష్కరించుకోవాలని మంథని పట్టణ అభివృద్ధి చేయాలనీ తెలిపారు.మంథని మున్సిపాలిటీ అభివృద్ధికి మారుపేరుగా నిలపాలని పాలక వర్గాన్ని కోరారు. గత సర్కార్ హయాంలో మంథని మున్సిపాలిటీ ఏమాత్రం అభివృద్ధి చెందలేదని శ్రీధర్ బాబు ఆరోపించారు.ఈ కార్యక్రమములో అవసరమగు ముఖ్య అంశాలు పారిశుధ్య, త్రాగునీటి, వీధి దీపాలు, -2లో

# అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలలో ప్రభుత్వం ప్రాధాన్యం

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 13:** అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినుండి అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలలో ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలోని గుడేటి సంఘం భవనంలో 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 14 లక్షల 36 వేల రూపాయల విలువగల చెక్కులను,15 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు, గల్ఫ్ లో మరణించిన రాయికల్ కి చెందిన తోట ధర్మయ్య ,అల్లిపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు 5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సేవలు 10 లక్షల వరకు పెంచిందన్నారు.రాయికల్ పట్టణంలో తాగునీటి కల్పనకు నిధులు మంజూరు,స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని, అర్హులను గుర్తించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులదేనని అన్నారు. అనంతరం రాయికల్ బాలుర పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.దివ్యాంగులకు మంచి విద్య బోధన కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం గా దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాయని దివ్యాంగులు విద్యతో ఏదైనా సాధించ వచ్చున్నారు. విద్యతో ఆత్మస్థైర్యం పెంపొందు తుందని దివ్యాంగులకు అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ -2లో

## కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 13:** కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గౌరవ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో మొత్తం 35 అంశాలను పొందుపరచగా వాటిలో 34 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికికాలువలను శుభ్రం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని గౌరవ వార్డు సభ్యులు కోరారు దీనికి స్పందించిన చైర్‌పర్సన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికికాలువలను శుభ్రం చేసే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ ఈఈ మేనేజర్ జేఏఓ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అప్రోచ్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తా -గ్రామస్తులకు ఎమ్మెల్యే డా.సంజయ్ హామీ.



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని జగిత్యాల ఎమ్మెల్యేడా. సంజయ్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే గ్రామస్తులు ఆందోళన చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. బ్రిడ్జి దగ్గర అప్రోచ్ రో డ్డు త్వరిత గతిన పూర్తి కి కృషి చేస్తానని, సంబంధిత ఈఈ, కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి త్వరిత గతిన పూర్తి చేయాలని, రాయికల్ మండల రామాజీ పెట్, మైతాపూర్ బ్రిడ్జి వద్ద కూడా సమస్య ఉందని పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు ,రవాణా దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె కస్తూర్బా పాఠశాల నుండి 10 వ తరగతి వార్షిక పరీక్షలు రాయడానికి సిద్ధమైన విద్యార్థి నులు 55 మందికి శుక్రవారం వెల్గటూర్ కు చెందిన యువ కాంగ్రెస్ నాయకులు వెలగందు ల సంతోష్ పరీక్షలకు అవసర మయ్యే సామాగ్రి కిట్ లను అందజేసి ఉదారత చాటుకున్నారు.పరీక్ష ప్యాడ్,4 పెన్నులు,స్కేలు,పెన్సిల్, షార్ప నర్,ఎరేజర్,హాల్ టికెట్ భద్రప రుచుకోవడానికి ప్రత్యేకమైన కవర్ ఈ సామాగ్రి కిట్ లో ఉన్నాయి.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మెరుగు మురళీ విద్యార్థులుఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితా లు సాధించాలని కాంక్షించారు. పేద విద్యార్థులకు తమ వంతు సహాయం చేయడం సంతోషం గా ఉందని,ఈ చిన్న సాయం వారి చదువుకు ఎంతో కొంత తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షు డు బందెల ఉదయ్ గౌడ్, మార్కెట్ కమిటీ డెరైక్టర్ జూపాక ప్రవీణ్,వార్డ్ సభ్యులు నక్కసురేష్,కొండలక్ష్మీనారాయణ,లకుమల్ల సాయి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అండగా నిలిచిన సంతోష్ కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# కోటిలింగాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయం పవిత్ర గోదావరి తీరానికి వచ్చే భక్తులు బస్సు సౌఖర్యం లేకపోవడంతో తీవ్రఇబ్బం దులు పడుతున్నారు. ప్రతినిత్యం గోదా వరిస్నానాలు కోటేశ్వరస్వామి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు.వీరికి వెల్గటూర్ వరకు మాత్రమే బస్సు సౌఖర్యం ఉండడం, వెల్గటూర్ నుండి కోటిలింగాలకు వెళ్లాలంటే మూడు కిలో మీటర్ల దూరం ఉండడం తో ఆటో లేదా నడిచి వెళ్లే పరిస్థితి ఉంది. అత్యంత ప్రాచీన శైవ క్షేత్రం, ఎల్లంపల్లి రిజర్వాయర్ నిండుకుండలా గోదావరి,స్నానాలకు అనువుగా ఘాట్లు,పర్యాటక శాఖ బోటింగ్ సదుపాయంఆహ్లాధకరమైన వాతావరణం ఉన్న యాత్రాస్థల మైన ప్పటికి వెల్గటూర్ నుండి బస్సు సౌఖర్యం లేకపోవడంతో సామాన్య భక్తజనం ఇబ్బందులు పడుతున్నారు.స్వంత వాహ నాలు ఉన్నవారు మాత్రమే కోటిలింగాల యాత్రాస్థలా నికి వచ్చే పరిస్థితి ఉంది.జగిత్యాల, కరీంనగర్,మంచిర్యాల ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆయా డిపోలకు సంబందించిన ఆర్టీసీ బస్సు సౌఖర్యం కల్పిస్తే కోటిలింగాల కు భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉంది. మంచిర్యాల నుండి కరీంనగర్ వెళ్లే బస్సు, కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్లే బస్సు వయా కోటిలింగాల మీదుగా వెళ్లేలా , జగిత్యాల డిపో కు చెందిన వెల్గటూర్ వరకు వచ్చే బస్సు ను కోటిలింగాల వరకు పొడగిస్తే భక్తులకు అత్యంతసౌఖర్యంగా ఉంటుంది. దీనితో భక్తులకు సౌఖర్యంతో పాటు ఆలయ అభి వృద్ధి జరిగేఅవకాశంఉన్నందున సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు వెంటనే చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు



**చురకలు విలేఖరి కరీంనగర్, మార్చి, 13:** కరీంనగర్ రూరల్ మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ కరీంనగర్ రూరల్ సీఐ ఏ, నీరంజన్ రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక దశ అని పేర్కొంటూ ఎలాంటి భయం లేదా ఆందోళనకు లోను కాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి తన ప్రతిభను చాటుకొని ఉత్తమ ఫలితాలు సాధించి వారికి పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందించిన మార్గదర్శకత్వాన్ని గుర్తించుకొని సమయపాలన క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని సీఐ తెలిపారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి పరీక్షలు అనేది తన జీవితంలో ముఖ్యఘట్టము ఇందులో మనము విజయం సాధించినట్లయితే మన చదువు పూర్తయినంతవరకు పరీక్షల్లో ప్రతి విద్యార్థి విజయవంతం అవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఉదయమే మేల్కొని ఈరోజు ఏ సబ్జెక్టు ఎగ్జామ్ ఉన్నది దానిని ఎలా ప్రిపేర్ కావాలని ముందే ఒక ప్రణాళిక రూపొందించి భయపడకుండా సమయాన్ని కన్నా ముందే పరీక్షా కేంద్రానికి వెళ్లి ప్రశ్న పత్రం తీసుకొని దానిని కొన్ని నిమిషాలు శూన్యముగా పరిశీలించి దానికనుగుణంగా పరీక్షలకు సన్నద్ధమై ప్రతి ప్రశ్నకు వివరంగా జవాబులు రాసి తర్వాత మరల ఒకసారి తను వ్రాసిన జవాబు పత్రాన్ని పరిశీలించి తప్పులుంటే సరిదిద్దుకొని సమయం పూర్తయ్యే వరకు పరీక్షా గదిలోనే ఉండి అన్ని గమనిస్తూ రేపు జరగబోయే సబ్జెక్టు గురించి ఎలా ప్రిపేర్ కావాలని ఒక నిర్ణయానికి వచ్చి ఇంటికి వెళ్లిన తర్వాత ఆ యొక్క సబ్జెక్టును వీలైనంత వరకు చదివి తిరిగి తెల్లవారి పరీక్షా కేంద్రానికి వెళ్లి భయం లేకుండా పరీక్షలన్నీ వ్రాసి విజయవంతంగా ముగించుకొని రావాలని కోరారు.పరీక్షలు రాసే విద్యార్థి విద్యార్థులు అందరూ విజయవంతంగా వ్రాసి ఉత్తమ ఫలితాలు అందించి వారి తల్లిదండ్రులకు వారికి చదువు నేర్పిన గురువులకు మరియు ఆ గ్రామానికి మంచి పేరు తేవాలని కోరుకుంటూ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తరఫున కోరారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై సర్కార్ ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి...**అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని, ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు = లక్షల పరిహారం చాలా గొప్ప కార్యక్రమం అని, ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం అందుతుందన్నారు. గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల, ఎన్ఆర్ఐ సంఘాలు ఎన్ఆర్ఐ పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారని, సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ పేదింటి ఆడబిడ్డకు ముఖ్యమంత్రి అండగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,ఎమ్మార్వో రామ్మోహన్, నాయకులు బాలే శంకర్, మహేశ్వర్ రావు, బాల ముకుందం, గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్, సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, మహేష్, ప్రకాష్, జమున రాజేందర్, ములసపు మహేష్ , సంగేపు మహేష్, ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్ లు పవిత్ర మహేష్,హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలలో ప్రభుత్వం ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి....** సైతం దివ్యాంగులకు అవసరమైన అన్ని పరికరాలు అందించే విధంగా కృషి చేస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతున్నాయి.గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల చొప్పున అందజేయడం గొప్ప కార్యక్రమం. గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఒటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్, కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి, పంచాయతీ అధికారి సుష్మా,వైస్ చైర్మన్ సౌజన్య , కౌన్సిలర్లు బత్తిని రాజేశ్వరి, పుర్రె శ్రీధర్,పల్లికొండ గంగాధర్,మాజీ ఛైర్మెన్ మోర హనుమండ్లు,సీనియర్ నాయకులు రాజి రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు, మచ్చ శేఖర్, పడిగేల రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్, బెజ్జంకి మోహన్,శేఖర్ రెడ్డి, అనూపురం శ్రీనివాస్ గౌడ్,మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,యం ఏ ముఖీద్,తిరుపతి గౌడ్,సర్పంచులు,కౌన్సిలర్ లు,నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

**మొదటి పేజీ తరువాయి....**మొక్కలు పెంపకం, చలివేంద్రాలు ఏర్పాటు మొదలగు వివిధ అంశాల మీద చర్చించి ఆమోదించడం జరిగింది. తదుపరి మెప్మా విభాగములో ఎస్ హెచ్ జి ఎస్ మెంబర్స్ స్వయంగా పనికి రాని వస్తువులతో తాయారు చేసిన సృజనాత్మక వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచీడి రాజు గౌడ్, శ్రీమతి స్రవంతి మద్దికట్ల, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, శ్రీమతి వేముల లక్ష్మి, యెల్లంకి వంశీధర్ మున్సిపల్ మహిళా సిబ్బంది, మెప్మా ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : సుతారి రాములు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 13 :** తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యాన్ని బీడీ యజమానులు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 1994 సంవత్సరంలో బీడీ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయడంతో కరువు భత్యాన్ని అమలు చేయాలని యజమాన్యాలతో ఒప్పందం కుదిరిందని తెలిపారు అప్పటి నుంచి ప్రతి సంవత్సరం వినిమయ ధరల సూచిక ప్రకారం కరువు భత్యం పెంపు అమలు అవుతోందన్నారు 2025 జనవరి నుండి డిసెంబర్ 31 వరకు వినిమయ ధరల సూచిక 1913 పాయింట్ల నుండి 1968 పాయింట్లకు పెరిగిందని అంటే 55 పాయింట్లు పెరిగినట్లు తెలిపారు ఒక్క పాయింట్‌కు 10 పైసల చొప్పున ?5.50 అదనంగా కరువు భత్యం పెరుగుతుందని చెప్పారు దీని ప్రకారం గత సంవత్సరం కూలీ డీఎ ఇతర ప్రయోజనాలను కలుపుకుని బీడీ కార్మికులు వెయ్యి బీడీలు చుట్టినందుకు ?268.31 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు అలాగే నెలసరి ఉద్యోగులైన బీడీ చాటల్ కార్మికులు, బీడీ ప్యాకర్స్‌కు ప్రతి నెల వేతనంతో పాటు ?165 కరువు భత్యం కలిపి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు పెరిగిన కరువు భత్యాన్ని వెంటనే అమలు చేయాలని బీడీ యజమానులకు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారుఈ కార్యక్రమం లో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న విశ్వనాథం సహాయ కార్యదర్శులు మునుగూరి హనుమంతు వెన్న మహేష్ జిల్లా కోశాధికారి ఎండి ముక్రం తదితరులు పాల్గొన్నారు.

# నేటీ నుండి "పది" పరీక్షలు

**- మండలం లో రెండు పరిక్ష కేంద్రలు**
**- పదో తరగతి పరీక్ష రాస్తున్న 303 మంది విద్యార్థులు**
**- కేంద్రానికి 9:30 గంటలలోగా విద్యార్థులు చేరుకోవాలి**
**- ఐదు నిమిషాల ఆలస్యమైన అనుమతిలేదు**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పదవతరగతి బోర్డు పరిక్షలు మార్చి 14వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.పదవ తరగతి పరీక్షలకు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశారు. ఇబ్రహిం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి,ఫకీర్ కోండాపుర్, బర్డిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్,వర్షకోండ, అమ్మకపెట్, డబ్బ, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విధ్యర్థులకు అయాగ్రామలలోని సర్పంచ్ ,విధ్యకమిటి అధ్యక్షులు,ఉపాధ్యాయులు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. విధ్యర్థులు మార్చి 14 మొదలుకోని ఎప్రిల్ 16 వరకు జరగనున్నయి. విధ్యర్థుల పరిక్షలు రాసెందుకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 213 మంది,గోధూర్ ఉన్నత పాఠశాల లో 90మంది విద్యార్థులు మెత్తం 303 మంది పరీక్షలు రాయనున్నారు. కాగ 24 మంది అధికారులు ఈ పరీక్షలను వివిధ హోదాల్లో నిర్వహిస్తారని,ఇందులో సెంటర్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లు, వెహికల్ ఇన్చార్జ్ ఉంటారని,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరు అయ్యేటట్లు చుడలని, ప్రతి పరీక్ష కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా విద్యాధికారి వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా సన్నద్ధం చేశారు.బోర్డు ఎగ్జామ్ మొదటిసారి రాస్తున్నప్పటికీ ఎలాంటి భయాందోళన లకు గురికాకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయలని.పరీక్ష పరీక్షకు మధ్య ఉన్న ఖాళి రోజులలో పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను తూచా తప్పకుండా పాటించి ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధంగా కష్టపడలని సూచించారు.

**విద్యార్థులు ప్రశాంతంగా పరిక్షలను రాయాలి**

**- ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు**

విధ్యర్థులు ప్రశాంతంగా పరిక్షలు రాయలని మండల విధ్యదికారీ బండారి మధు పెర్కోన్నారు.ఇష్టం పరిక్ష ను రాసి ఓత్తిడీ పెట్టుకోవద్దన్నారు.కేంద్ర లలో సిసి కెమెరా లను ఎర్పాటు చేసి ఎ లాంటి అవంచనియ ఘటనలు జరగ కుండా అన్ని చర్యలు తిసుకున్నాం.గత సంవత్సరం జరిగిన పదోతరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిం చారని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీలో ప్రాధాన్యత ఇవ్వబడు తుందన్నారు.పరీక్షలు రాస్తున్నా విధ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



# లోక కళ్యాణం కోసం శాంతి హోమం

**-సాంబశివుని ఆలయంలో వార్షిక ఉత్సవంలో హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :**

ప్రజలు సుభిక్షంగా ఉండాలని లోక కళ్యణం కోసం శాంతి హోమం నిర్వహించినట్లు హంపీ పీఠాధిపతి జగద్గురువులు శంకరాచార్య విద్యారణ్య భారతి స్వామి అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామం లోని సాంబశివుని అలయంలో ద్వితీయ వార్షికోత్సవం ఘణనంగా జరిగింది. అలయం లో రెండు రోజులుగా హోమం,నిత్య అరాదన ,అబిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీ పార్వతీ సమేత సాంబశివ స్వామి వారి కళ్యాణ మహోత్సవంను అర్చకులు కప్పగంటి గంగ ప్రసాద్ దీక్షిత్ కరకమములచే ఘనంగా జరిగింది. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.సాయంత్రం శ్రీ పార్వతీ సమేత సాంబశివ స్వామి వారి రథోత్సవం గ్రామంలో ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు బద్దం భూదేవి,- గంగాధర్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**-విద్యుత్‌శాఖ జిల్లా అధికారికీ వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ భాస్కర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :** గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం అమ్మకపెట్ గ్రామ సర్పంచ్,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి శుక్రవారం జగిత్యాల జిల్లా విధ్యుత్ శాఖ(ఎన్ పి డిసి యల్ ) జిల్లా సూపరిడెంట్ ఇంజనీర్ సుదర్శనంను కలిసిన గ్రామంలో పలు విద్యుత్ సమస్యల ను పరిష్కరించలని వినతిపత్రం సమర్పించారు.అనతలం సూపరిడెంట్ శాలువ తో సన్మానించారు.ఈసందర్భంగా ఎస్ సి సమస్యలు పరిస్కారం చేస్తమని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :** ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలని,ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్ర వారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ ఓదెల రామకృష్ణ జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామం డ్రైడే ఫ్రైడే సందర్భంగా నిటీ ట్యాంక్, డ్రెనేజీ లను పరిశీలించారు.తండా గ్రామంలో ఎంపిపిఎస్ స్కూలులో మధ్యాహ్న భోజనం పరిశీలించారు, మహిళ సంఘం భవన నిర్మాణం,నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహేశ్వర రెడ్డి,సర్పంచ్‌లు బస శ్రావణ్,మేఘవత్ లత,పంచాయతీ కార్యదర్శి లు రమేష్, నిరోష, ఎఎన్ ఎం, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :** కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధుర్,వేములకుర్తి,ఇబ్రహింపట్నం గ్రామంలోని కుమ్మరి సంఘ కుంటుబ సభ్యులు నిర్వహించారు.ఈసందర్భంగా మెల్లమాంబ చిత్రపటం,విగ్రహం కు పులమాలాలు వేసి వేడుకలు ఘణనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి,కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16 వ శతాబ్దం కు చెందినదని అన్నారు.హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 13 :** నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగం గా జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఆయిల్ ఫామ్ సాగు॥ చేసే రైతులు సిద్దిపేట జిల్లా నరిమెట్టలో ఆయిల్ ఫేడ్ ఫ్యాక్టరీ



సందర్శన, శిక్షణ మరియు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమానికి వెళ్తున్న బస్సును ఎమ్మెల్యే డా.సంజయ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలని, రైతులు వ్యవసాయ సాగు లో ఆదాయం ఆర్జించాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. నేడు దేశంలో అత్యధిక డిమాండ్ ఉన్న పంట ఆయిల్ ఫామ్ సాగు అని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చన్నారు. జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత, సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, హార్టికల్చర్ అధికారి స్వాతి, జిల్లా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ అమెరికా యుద్ధం ఆపాలి...శాంతి చర్చలు జరపాలి

**-ఈనెల 16న జిల్లా కేంద్రంలో నిరసన : సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 13 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జగిత్యాల జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సిపిఐ ప్రభాకర్ భవన్‌లో శుక్రవారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడవెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




ప్రజా సమస్యల పట్ల కమ్యూనిస్టు శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. పార్టీ నిధుల సేకరణ చేపట్టడంతో పాటు పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఇటీవల ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు దీంతో అవసరమైన వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై భారమవు తాయని అన్నారు కాబట్టి యుద్ధ వాతావరణాన్ని వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో ఈనెల 16న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ములుగురి హనుమంతు వెన్న సురేష్ కొక్కుల శాంత సుతారి రాములు ఎండి ముక్రం మొహమ్మద్ ఉస్మాన్ ఎండి అక్రమ్ వెన్న మహేష్ రాజన్న కిరణ్ శ్రీనుగాదే దేవ దాస్ ఎండి సమీర్ పాల్గొన్నారు.

# అరుణకు ఉమెన్స్ డే అవార్డు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :** జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షు రాలు క్యారంగుల అరుణ ఉమేన్స్ డే అవార్డు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరెట్ సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు, అధికారిణిలు పాల్గొనగా ముఖ్య



అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు హాజరయ్యారు. జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుణ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతుండగా ఈమెకు ఉమేన్స్ డే అవార్డును అదనపు కలెక్టర్ లత, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లు సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణను ఉద్యోగులు, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగులు నారాయణ, సతీష్ కుమార్, భాగ్య అభినందనలు తెలిపారు.

# కవయిత్రి అయిత అనితకు ఉమేన్స్ డే అవార్డు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 13 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవయిత్రి, ఉపాద్యాయురాలు అయిత అనిత కు ఉమేన్స్ డే అవార్డు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరెట్ సముదాయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు, అధికారిణిలు పాల్గొనగా ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు హాజరయ్యారు. సాహిత్య రంగంలో మరియు ఉపాధ్యాయ వృత్తి లో విశేష కృషికి గాను ఈమెకు ఉమేన్స్ డే అవార్డును అదనపు కలెక్టర్ లత, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లు సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, లక్కరాజు శ్రీ లక్ష్మి, ములస్తం లావణ్య, మద్దెల



సరోజన, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రాధ, రమాదేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# హనుమాన్ అర్ధ మండల దీక్షలు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (13) :** హనుమాన్ అర్ద మండల దీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 21 రోజుల దిక్షను స్వికరించేందుకు జగిత్యాల జిల్లా సరిహద్దు గండిహన్మన్ దేవలయం, అమ్మక్కపెట్ రామస్వామి గుట్ట, అయా గ్రామలలోని హన్మాన్, రామలయాలలో అర్చకులు మాలదారణ చేశారు. మండలంలో వందల సంఖ్యలో హన్మాన్ భక్తులు మాలదారణ చేసుకున్నరు. ఈ కార్యక్రమంలో దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

# రాజక్కపల్లిలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం డలం రాజక్కపల్లి గ్రామంలో సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్బంగా ప్రజల భాగస్వామ్యంతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిం చారు. శ్రమదానం కార్యక్రమం లో పాల్గొన్న వారికి పెరుగు ప్యాకెట్లు పంపిణిచేశారు. గ్రామంలోని 45 మంది కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేశం పంచాయతి సెక్రటరీ స్రవంతి, పాలకవర్గసభ్యులు బోడకుంటి తిరుపతి, బొడ్డు రమేష్, కొమిరే రమేష్, బోడకుంటి శారద, పత్తి పాక శ్రీనివాస్, మనోహర్, ప్రశాంత్, పోతురాజుల చంద్రశేఖర్, ఎరొళ్ల సతీష్, దోరిశెట్టి తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**-మండల విద్యాధికారి పి,ప్రభాకర్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాధికారి పి, ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలం మొత్తం లో 379 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, ఇందులో బాలురు 180, బాలికలు 199 మంది ఉన్నారు. దీనికి చెగ్యాం ఉన్నత పాఠశాల, కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో ఏ,బి సెంటర్లలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, శనివారం నుంచి మొదల వుతున్న పరీక్షలు ఉదయం 9.30గం,ల నుండి మధ్యాహ్నం 12,30గం,ల వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షల కేంద్రాలకు 30నిమిషాల ముందుగానే చేరుకోవాలని, మొదటి రోజు మాత్రం ఒక గంట ముందు చేరుకోవాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు, మండల విద్యాధికారితెలిపారు.

# పిటిఓ కానిస్టేబుల్‌గా వెల్గటూర్ యువవకుడు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన రంగు హరీష్ గౌడ్ కరీంనగర్ పిటిసిలో 9నెలల పాటు ట్రైనింగ్ పూర్తి చేసుకొని శుక్రవారం హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు కుటుంభీకులు తెలిపారు. ఈయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంతో తల్లిదండ్రులు రంగు శంకరయ్య, బుచ్చవ్వ, కుటుంబ సభ్యులు, బందు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హరీష్‌ను అభినందించారు.



# రాబోయే జన్మదినోత్సవం వరకు కవితక్క సీఎం కావాలి

**-జాగృతి అధ్యక్షులు వరద సతీష్**
**-వైస్ ఎంపీపీ జాగృతి నాయకులు కదిరే భాస్కర్ గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** రాబోయే జన్మ దినోత్సవం వరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవితక్క సీఎం కావాలని జాగృతి అధ్యక్షులు వరద సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం డే కేర్ సెంటర్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మ దినం సందర్భంగా వృద్ధుల సమక్షంలో జాగృతి నాయకులు శుక్రవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షులు వరద సతీష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క కొత్తపార్టీ పెట్టబోతున్నారని అందరూ దీవించాలని ఆయన కోరారు.కవితక్క ఆయురారోగ్యాలతో తులతూగాలనీ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా అక్కకు ఉండాలని ఆయన కోరు కున్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకునే దిశగా అక్క ఏ విధంగా కృషి చేసిందో రాబోయే కాలంలో కూడా అక్క కొత్త పార్టీ పెట్టి రాబోయే కాలంలో అక్క సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఎల్లారెడ్డిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ జాగృతి నాయకులు కదిరే భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఆమె అప్పటి నుండి ఇప్పటివరకు ఆమె చేసిన మంచి పనుల దీవెనలు కవితక్కను సీఎంగా చేస్తాయన్నారు.జన్మదిన వేడుకల్లో జాగృతి నాయకులు ఆంజనేయులు డే కేర్ సెంటర్‌కు చెందిన వృద్ధులు పాల్గొన్నారు.

# నేడు దావతే ఇఫ్తార్‌ను విజయవంతం చేయండి

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, మార్చి 13 :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని కమాన్ టూ హౌసింగ్ బోర్డ్ రోడ్ లో గల మధు గార్డెన్ లో ఎంఐఎం పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్ తో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి మధు గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతిఒక్కరికి ఆహ్వానం ఉందని, ఉమ్మడి జిల్లాకు చెందిన, కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో, సుమారు 3వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 4:30గంటల మధు గార్డెన్ చేరుకొని మౌలాన ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందన్నారు. అనంతరం ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ చేసుకొని, ఇదే ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజన ఏర్పాట్లను చేశామన్నారు. కావున కరీంనగర్ పట్టణ ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, టౌన్ కమిటీ మొయినుద్దీన్ ఖాద్రి, ఇబ్రహీం, ఆతిన, అబ్దుల్లా ఆసిమ్, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, నాయకులు అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అజర్ దబీర్, వాజిద్ అలీఖాన్, సాజిద్, ఫసియోద్దీన్ ఖాలీద్, ఖమరుద్దీన్ షబ్బీర్, నిజాం, నౌమాన్, మిర్జా పాషా, తయ్యబ్, ఎక్బాల్, శాలిమార్ రిజ్వాన్, షాకిర్, బాబామియా తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో చైన్ స్నాచింగ్ కేసు ఛేదన

**-ఐదుగురు నిందితుల అరెస్ట్**




**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి 13 :** తిమ్మాపూర్ మండల పరిధిలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి వైద్యుడిపై దాడి,చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు.ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు,బంగారు గొలుసు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.

**నేపథ్యం :** గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్ఎంపీగా పనిచేస్తున్నారు. నిందితుల్లో నలుగురు స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాగా, ఒకరు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు. వీరు జల్సాలకు అలవాటు పడి, గతంలో అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి సంబంధించి యజమానికి చెల్లించాల్సిన రూ. 40,000/-ల కోసం దొంగతనానికి పథకం వేశారు. ఒంటరిగా తిరిగే కొమురయ్య మెడలోని బంగారు గొలుసును లక్ష్యంగా చేసుకుని, మార్చి 11న కరీంనగర్‌లో స్విఫ్ట్ డిజైర్ కారుఅద్దెకు తీసుకుని మాటు వేశారు.

**ఘటన వివరాలు:**

మార్చి 11వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో కొమురయ్య నేదునూర్ నుండి తనమోటార్ సైకిల్‌పై వస్తుండగా,నిందితులు కారులో వెంబడించారు. నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద అతడిని అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి భయభ్రాంతులకు గురిచేశారు.అనంతరం ఆయన మెడలోని తులంబంగారు గొలుసు మరియు రూ.1,000/-నగదు దోచుకుని పరారయ్యారు.

**పోలీసుల దర్యాప్తు - అరెస్ట్:**

ఈ ఘటనపై సిపి గారి ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సి.ఐ. మరియు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. నేడు (మార్చి 13) ఉదయం 8:00 గంటలకు ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడమే కాకుండా,కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు కూడా ఒప్పుకున్నారు.

**అరెస్టయిన నిందితులు:**

పెనుగొండ అబినైజర్ (19), గుండ్లపల్లిపంబాల నాగరాజు (19), గుండ్లపల్లి గుజ్జేటి మధువర్ధన్ (19), బొట్లవనపర్తి (పెద్దపల్లి జిల్లా)మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (19), నుస్తులాపూర్

**మరో బాల నిందితుడు**

స్వాధీనం చేసుకున్న వస్తువులు : నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు (TS08-EF-3389) ఒక తులం బంగారు గొలుసు (విలువ సుమారు రూ.1,00,000/-)4 మొబైల్ ఫోన్లు రూ.1,000/- నగదు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసిపి కరీంనగర్ రూరల్ విజయ కుమార్, తిమ్మాపూర్ సి.ఐ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. కాలనీ ఎస్.ఐ అన్వర్,మరియు కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్,అనిల్ కుమార్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుని పోరులో "పోరెడ్డి"



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోటీకి సుముఖత వ్యక్తం చేశారు.ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘానికి ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించాలని మండల కోర్ కమిటీ నిర్ణయించింది.ఈ నెల 15 16 తేదిలలో రెండు రోజులు నామినేషన్ వేయుటకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు చర్చ మండలిలో ఏర్పాటు చేశారు.నామినేషన్ ఫీజ్ 10పదివేలుగా నిర్ణయించారు.నామినేషన్ వేసే అభ్యర్థికి ఇద్దరు ప్రతిపదించేవారు ఉండాలి మరియు నామినేషన్ వేసే అభ్యర్థి తమ గ్రామ సంఘంలో గాని మండల సంఘంలో సభ్యులుగా ఉండాలని పోటీ చేసే అభ్యర్థికానీ ప్రతిపాదించేవారుగాని మండల సంఘానికి ఎలాంటి బకాయిలు ఉండకూడదని నిర్ణయించారు.ఇట్టి మండల ఎలెక్షన్స్ సంబందించి పూర్తి బాధ్యత నిర్ణయాలు కోర్ కమిటీకి ఉంటాయని కోర్ కమిటీ తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఏదైనా సమాచారం కావాలంటే జంకె ప్రవీణ్ రెడ్డి -అక్కపెల్లి, 8897114150 రాగుల ఎల్లారెడ్డి -ఎల్లారెడ్డి పేట ,9866806664 జంగా అంజిరెడ్డి -బండలింగం పెల్లి ,9908897556 వారిని సంప్రదించాలని కమిటీ కోరింది.మండలంలోని పలు గ్రామాలకు చెందిన రెడ్డి సంక్షేమ సంఘానికి చెందిన యూత్ సభ్యులు అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నట్లు సమాచారం.

# నేడు పరీక్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 13 :** వీణవంక మండలంలో శనివారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని మండల విద్యాధికారి ఎస్. శోభారాణి తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంక పరీక్షా కేంద్రంలో 125 మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరు పరీక్ష కేంద్రంలో 107 మంది విద్యార్థులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘన్ముక్ల పరీక్ష కేంద్రంలో 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు.అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉమెన్స్ వాలీబాల్ టీమ్ అసిస్టెంట్ కోచ్‌గా ముద్రకోలా అఖిల



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనబోయే తెలంగాణ ఉమెన్స్ వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ గా గొల్లపల్లి కి చెందిన సీనియర్ వాలీబాల్ ప్లేయర్ ఎంపికయ్యారు.ఫిబ్రవరి 16 నుండి20 వరకు వేములవాడ పట్టణ కేంద్రంలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మార్చి 2 నుండి 12 వరకు జరిగిన ప్రత్యేక శిక్షణ శిబిరం లో పాల్గొన్న అఖిల తెలంగాణ ఉమెన్స్ జట్టును భువనేశ్వర్ లో ఈనెల 14నుండి 20తారీకు వరకు జరగబోయే జాతీయస్థాయి ఆటలలో పాల్గొనేందుకు మార్చి 13 నాడు ప్రయాణమై వెళ్లారు.తమ గ్రామ క్రీడాకారిణి రాష్ట్ర జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా ఎంపిక అయినందుకు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అఖిలకు అభినందనలు తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తీర్పు

**-కేసును క్లోజ్ చేస్తున్నట్లు సుప్రీం కోర్టు చెప్పింది**
**-స్పీకర్ తీర్పు కాపీలు ఇవ్వడం లేదని మా తరపు న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు**
**-మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 13 :** 48 గంటల్లో తీర్పు కాపీలను ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.స్పీకర్ తీర్పు కాపీల కోసం ఎదురు చూస్తున్నాం.మేము రెండు సంవత్సరాల క్రితం పిటీషన్ వేస్తే స్పీకర్ ఇప్పుడు తీర్పు ఇచ్చారు.ఫిరాయింపు నిరోధక చట్టం అనేది 53 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ హయంలో 1985 లో రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ లో పెట్టారు.ఫిరాయింపుల చట్టానికి తూట్లు పొడుస్తున్నారు.1/3 వంతు సభ్యులు వేరే పార్టీలోకి వెళ్తే వారిపై అనర్హత వేటు ఉండదని చట్టంలో పెట్టారు.2003 లో వాజ్ పాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 2/3 వ వంతు సభ్యులు పార్టీ మారితే వారిపై అనర్హత వేటు ఉండదని చట్టం చేశారు.రాజీవ్ గాంధీ ,కాంగ్రెస్ పార్టీ తెచ్చిన చట్టాన్ని రేవంత్ రెడ్డి చంపేశారు.దేశం మొత్తం రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ తిరుగుతున్నారు. తెలంగాణ లో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ తీర్పు చెప్పినా రాహుల్ స్పందించడం లేదు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.రాజ్యాంగంలో 10 వ షెడ్యుల్ ఎందుకు జాతీయ జెండాను అపహాస్యం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జెండా కప్పితే అది జాతీయ జెండా అని అన్నారు.కడియం శ్రీహరి,దానం నాగేందర్ ఇద్దరిపై అనర్హత వేటు పడుతుందని అందరూ భావించారుఉప ఎన్నికలు వస్తే గెలవలేరని దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని స్పీకర్ తీర్పు ఇచ్చారు.దానం నాగేందర్ అఫిడవిట్ ఫైల్ చేసి కాంగ్రెస్ బీఫామ్ పై పోటీ చేశారు.ఒక వ్యక్తి ఒకే సారి రెండు, మూడు పార్టీల నుంచి పోటీ చేయవచ్చా అనేది కేంద్ర ఎన్నికల సంఘం చెప్పాలి.ఒక పార్టీ ఎమ్మెల్యే మరో పార్టీ బీఫామ్ పై లోక్ సభకు పోటీ చేస్తే పార్టీ మారలేదని ఎట్లా చెప్తారు.స్పీకర్ పదవికి కళంకం తెచ్చారు.ప్రజలు వీళ్లకు బుద్ది చెప్పడం ఖాయం.ఎమర్జెన్సీ పెట్టినందుకు ఇందిరాగాంధీని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు ఓడించారు.రాజ్యాంగం పట్టుకుని తిరగడానికి రాహుల్ గాంధీ ఆనర్హుడు.దీనిపై రాహుల్ గాంధీ ఏం సమాధానం చెప్తారు.స్పీకర్ తీర్పును కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవాలి.దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం కు లేఖ రాస్తాము.ఒక వ్యక్తి ఒకే స్థానం నుంచి మూడు పార్టీల నుంచి పోటీ చేయవచ్చా...?సమాజ్ వాదీ పార్టీ నుంచి గెలిచి బీఎస్పీలో చేరితే యూపీలో ఎమ్మెల్యేపై వేటు వేశారు.స్పీకర్ తీర్పుపై హైకోర్టులో పిటీషన్ ఫైల్ చేయబోతున్నాము.ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ,పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి లలితా రెడ్డి పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించాలి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ పాలకుర్తి మార్చి 13 :** ఆత్మ(వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ),పాలకుర్తి ద్వారా రైతులు నూతన సాంకేతిక పై అవగాహన సదస్సు నిర్వహించారు. కెవికె రామగిరి ఖిల్లా/శాస్త్రవేత్తలు బృందం మరియు -ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) పాలకుర్తి ద్వారా రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతుల్లో పై అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యంగా...-విత్తనాలు, ఎరువుల సరైన వినియోగ-నీటి నిర్వహణ.-పంటల బీమా, మార్కెటింగ్ సౌకర్యాలు గురించి వివరించారు.-పెస్టిసైడ్ టాలిరంట్ హెచ్ఎంటి పత్తి సాగు వల్ల కలుగు దుష్ప్రభావాలు.-భూసార పరీక్ష కార్డు ద్వారా రసాయన ఎరువుల వాడకం.-ప్రకృతి వ్యవసాయం వల్ల కలుగు లాభాలు వివరించారు. తథానంతరం పిఎం కిసాన్ 22వ విడత నిధుల విడుదలను గౌరవ ప్రధాని చేతులు మీదుగా కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయడం జరిగింది. రైతు సోదరులు అర్హత ఉండి ఇప్పటికీ పిఎం కిసాన్ రానివారు, పీఎం కిసాన్ పై సందేహాల ఉన్నవారు.పీఎం కిసాన్ లబ్ధిదారులు ,అభ్యుదయ రైతులు



సందేహాలు నివృత్తి చేశాము.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు పాలకుర్తి బాలూరి శశిధర్ ,జయ్యారం ఏఈఓ ఎమ్.యోజన ,వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్,ఈసాలా తక్కలపల్లి సర్పంచ్ బండి శ్రీనివాస్,కెవికె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ పిల్లి. కిరణ్ , డాక్టర్ వై .వెంకన్న,డాక్టర్ టి వినోద్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో డంపింగ్ యార్డ్‌పై "రాజకీయ" దుమారం

**-వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ సమీపంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌పై రాజకీయ దుమారం చెలరేగుతోంది.హుజురాబాద్ మండలం లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి వరంగల్ కరీంనగర్ జిల్లాలలోని పలు మున్సిపాలిటీల నుండి చెత్తను ఇక్కడికి తరలించి చెత్త ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేయాలనే ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే దీనికి హుజూరాబాద్ డంపు యార్డ్ నిర్మాణ ప్రతిపాదన వివాదానికి కారణం అవుతోంది. హుజురాబాద్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది.



పట్టణం నలువైపులా విస్తరిస్తోంది. హుజురాబాద్ మీదుగానే వరంగల్ కరీంనగర్ హైవే నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. భూముల రెట్లు పెరిగాయి. ఈ దశలో ఇక్కడ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రాజకీయ పక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే చాలా మునిసిపాలిటీల నుండి చెత్త ఇక్కడికి వచ్చి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉంది. అలాగే అంటురోగాలు ప్రబలే అవకాశం కూడా ఉంటుంది. దీంతోపాటు భూముల ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఇలాంటి ప్రాజెక్టు ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని అన్ని రాజకీయ పక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి.ఇటీవల కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ విషయం పై మంత్రుల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సామాజికవేత్త సబ్బని వెంకట్ కూడా డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ఎమ్మెల్సీ కోదండరాంతో చర్చించారు. బిజెపి నాయకుడు కూడా దీన్ని వ్యతిరేకించారు .అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనను విరమింప చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉంది.డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు కాకపోతే ఆ ప్రభావం కాంగ్రెస్ పార్టీపై పడే అవకాశం ఉంది. దీనిపై కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ ఏ విధంగా స్పందిస్తారోననే చర్చ జరుగుతోంది.ఇదిలా ఉంటే వరంగల్ హనుమకొండ జిల్లాల నేతలు డంపింగ్ యార్డ్ తమకు వద్దు అని.. అది హుజురాబాద్ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై మంత్రులపై ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తోంది. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన అన్ని రాజకీయ పక్షాలకు ఎజెండాగా మారింది.ప్రభుత్వం ఈ అంశంపై ఏ విధంగా ముందుకు వెళుతుందోననే ఉత్కంఠ నెలకొంది.

## సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 13 :** మృతుని కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు శుక్రవారం పరామర్శించారు. మంథని పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.సతీష్ కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 13 :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాబోయే విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ల కొరకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.దీనిలో భాగంగా శుక్రవారం వీణవంకలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి వీణవంక సర్పంచ్ దాసారపు రాజేంద్ర ప్రసాద్ కళాశాల అడ్మిషన్ల పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంకలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులను కలిసి డిగ్రీ అడ్మిషన్ల కొరకు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విస్తృత బోధనా అనుభవం ఉన్న అధ్యాపకులచే బోధన అందించబడునని తెలిపారు.బాలురు బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి డే స్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కలదని తెలిపారు.

## చిన్నారులు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 13 :** చిన్నారులు గర్భిణీలు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం తీసుకోవాలి అని కల్వచర్ల సర్పంచ్ వేళ్ళ శారద కుమార స్వామి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో తెనుగుపల్లిలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన ,అక్షరాభ్యాసం,శ్రీమంతం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి,వార్డు సభ్యులు చిందం కవిత,రేండ్ల కుమారస్వామి పాల్గొన్నారు. చిన్నారులకు మొదటి అన్నం తినిపించే ఈ పవిత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి దగ్గరుండి నిర్వహించి పిల్లలకు అన్నప్రాసన చేయించారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పిల్లల చదువు పట్ల శ్రద్ధ చూపాలని తల్లి దండ్రులను కోరారు.గర్భిణీ స్త్రీకి శ్రీమంతం కార్యక్రమాన్ని అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిందం కవిత, రేండ్ల కుమారస్వామి,అంగన్‌వాడి టీచర్స్,ఏఎన్ఎండి తార, ఏఎన్ ఎం పి తిరుమల ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా పెరగాలని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆశీర్వదించారు.

# కరీంనగర్ పీటీసీలో ఘనంగా కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్



**చురకలు క్రైమ్ ప్రతినిధి:కరీంనగర్, మార్చి 13,** కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో 99 మంది నూతన కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గత ఏడాది జూన్ 16న ప్రారంభమైన ఈ బేసిక్ ఇండక్షన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు నేడు విధుల్లోకి చేరడానికి సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గౌరవ వందనం స్వీకరించారు. పీటీసీ ప్రిన్సిపాల్ ఎం.పిచ్చయ్య సీపీకి పూలమొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.శిక్షణ వివరాలు:వివిధ కారణాల వల్ల గతంలో శిక్షణకు హాజరు కాలేకపోయిన పలు బ్యాచ్ నియామకాల్లోని అభ్యర్థులకు ఈ తొమ్మిది నెలల శిక్షణలో పాల్గొన్నారు. వీరిలో:సివిల్: 25 మందిఆర్మ్డ్ రిజర్వ్ 13 మంది తెలంగాణ స్పెషల్ పోలీస్ 55 మంది మొత్తం 99 మంది 100 శాతం ఉత్తీర్ణతతో శిక్షణను ముగించారు.

ఇందులో పలు విభాగాల్లో 27 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు శిక్షణలో నేర్పిన అంశాలు:శిక్షణార్థులకు కేవలం శారీరక దృఢత్వమే కాకుండా, సమగ్రమైన వృత్తి నైపుణ్యాలను నేర్పించారు.ఇందులో భాగంగా నూతన చట్టాలు, మేజర్ & మైనర్ యాక్ట్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఫోరెన్సిక్ సైన్స్ మరియు స్థానిక చట్టాలపై అవగాహనా అందించారు.అదేవిధంగా వెపన్ హ్యాండ్లింగ్, ఫైరింగ్, డ్రిల్, యోగా, కరాటే మరియు శారీరక వ్యాయామం పై కూడా శిక్షణలో భాగంగా ఉన్నాయి. అదనపు నైపుణ్యాలు: మానసిక ఒత్తిడి అధిగమించడం, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మరియు సైబర్ నేరాలపై అవగాహన.ప్రతిభ కనబరిచిన విజేతలు:శిక్షణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి సీపీ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు:బెస్ట్ ఆల్ రౌండర్: జి. రోహన్ వరంగల్)బెస్ట్ ఇండోర్ టాపర్: టి. అఖిల (సివిల్, నారాయణపేట్)బెస్ట్ అవుట్ డోర్: బి. సురేష్ (, మహబూబాబాద్)బెస్ట్ ఫైరర్: బి. మహేష్ కొమురం భీం ఆసిఫాబాద్)ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, "తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే అగ్రగామిగా ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో, నూతన కానిస్టేబుళ్లు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, నేరాలను అరికట్టడంలో చురుకైన పాత్ర పోషించాలి" అని పిలుపునిచ్చారు.పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, 2010లో ప్రారంభమైన ఈ పోలీసు శిక్షణ కళాశాల ద్వారా ఇప్పటివరకు వేలాది మందికి శిక్షణ ఇచ్చామని, పీటీసీ అభివృద్ధికి సహకరిస్తున్న సీపీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిటిసి వైస్ ప్రిన్సిపాల్ మహేష్ , డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కళలకు ప్రతిరూపం అల్ఫోర్స్ టైనీటాట్స్





**చురకలు విలేఖరి కరీంనగర్, మార్చి, 13 :** సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆనందంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని దామెర్ల ప్రీతి , జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, మరియు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "సంచిత" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులకు తప్పనిసరిగా పుస్తక పఠనంతో పాటు పలు విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని తద్వారా వారికి ఆ విషయాలలో పట్టు సాధిస్తారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జరుగుతున్నదని మరియు వారు అవలంబించే విద్యా విధానం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమని అభివందిస్తూ విద్యార్థుల అభివృద్ధికై ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డి ని అభినందించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని మరియు ఆ లక్ష్యాల సాధనకై ప్రతినిత్యం కృషి చేయాలని మరియు తల్లిదండ్రులు ఏర్పరచిన లక్ష్యాలను సైతం చేరుకొని అగ్రగామిగా నిలవాలని వారు చెప్పారు. డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఒక క్రమశిక్షణతో పాటు లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం చాలా అవసరమని మరియు లక్ష్యాలను చేదించడం ద్వారా ద్వారా సమాజంలో తగిన గుర్తింపుతో పాటు ఉత్తమమైన స్థానాలను సి ్ధ ం ఎ డ తా వ ు ని అభిప్రాయపడ్డారు.అల్ఫోర్స్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ అదృష్టవంతులని భావించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింపచేశాయి మరియు నాటికలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 13 :** మైనర్ బాలిక పై బలవంతపు వేధింపుల పోక్సోకేసులో ఒక నిందితునికి 03 నెలల జైలు శిక్షతో పాటు 1000-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ శుక్రవారం రోజు తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి తెలిపారు.ఎస్ పి తెలిపిన వివరాల ప్రకారం ఒక మైనర్ బాలికను 2020 సంవత్సరంలో నింధితుడు మాచారెడ్డి మండలం బంజాపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సింగ్ శంకర్ అనే వ్యక్తి మైనర్ బాలిక వెంట పడుతూ మాట్లాడమని బలవంతపు వేధింపులకు గురి చేయగా అట్టి విషయంలో మైనర్ బాలిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఆనాటి ఎస్.ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపున పి.పి. పెంట శ్రీనివాస్ వాదించగా, ఎల్లారెడ్డిపేట్ ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్లు శ్రీనివాస్,నవీన్ లు కోర్టులో 08 మంది సాక్షులను ప్రవేశ పెట్టీ కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ నింధితుడు అయిన సర్దార్ సింగ్ కి 03 నెలల జైలు శిక్ష విధిస్తూ 1000 రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట్ సి .ఐ ఓ .వెంకటేష్ మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు , ప్రాసిక్యూషన్ల సంయుక్త వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సి ఐసూచించారు. పీపీ పెంట శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట్ ఎస్ ఐ రాహుల్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్‌లు ఉన్నారు.

# బోయిన్ పేటకు నిధులు కేటాయించండి.



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 13.** మంథని మున్సిపాలిటీలోని బోయిన్ పేట్ సమస్యలు పరిష్కారించాలని మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేసిన 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి వినతి పత్రం అందజేశారు. మంథని మున్సిపల్ సమావేశానికి ముఖ్య అతిధి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్ధిల్ల శ్రీధర్ బాబు కి బోయిన్ పేట్ లోని పలు సమస్యల మీద వినతి అత్రం 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి అందజేశారు.కల్లు మండువా నుండి బొక్కల వాగు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో కలసి 20 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని...బోయిన్ పేట్ లోని గల్లీలలో మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. బోయిన్ పేట్ కు 3 మంచి నీటి బోర్లు వేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.బోయిన్ పేట్ లో నిరుపేదలు ఎక్కువ ఉండడం వల్ల ఇందిరమ్మ ఇల్లు లు అధికంగా మంజూర్ చేయాలి అని కోరారు..వీటికి సానుకూలంగా మంత్రి స్పందించి తప్పకుండా పరిస్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది...

### అల్లరి మూకల అదుపుపై

# పోలీసులకు ప్రత్యేక శిక్షణ

### - కరీంనగర్ సీపీ గౌస్ ఆలం.



**చురకలు క్రైమ్ ప్రతినిధి:కరీంనగర్, మార్చి 13, :** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలను సమర్ధవంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మ్డ్ రిజర్వ్ మరియు క్విక్ రియాక్షన్ టీమ్ సిబ్బందికి "మాబ్ ఆపరేషన్ డ్రిల్" పై శుక్రవారం సమగ్ర శిక్షణ నిర్వహించారు. కరీంనగర్ బైపాస్ రోడ్డులోని కమిషనరేట్ శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షించారు.శిక్షణలోని ముఖ్యాంశాలు:ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి ప్రత్యక్ష అవగాహన కల్పించారు. లాఠీ డ్రిల్ & ఫైరింగ్: గుంపులుగా చేరి అల్లర్లు సృష్టించే వారిని చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేసే విధానం, గ్యాస్ గన్ పేల్చే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.సాంకేతిక పరికరాల వినియోగం: స్మోక్ గన్ ఫైరింగ్ మరియు 'వజ్ర' వాహనాన్ని క్షేత్రస్థాయిలో ఎలా వినియోగించాలో వివరించారు.అల్లరి మూకలు ఆకస్మికంగా దాడికి దిగినప్పుడు, స్వీయ రక్షణ పాటిస్తూనే వారిని ఎలా నిలువరించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, "ప్రజల ప్రాణ ఆస్తి నష్టాలను నివారించడం, శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల ప్రథమ కర్తవ్యం. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినప్పుడు సంయమనంతో వ్యవహరిస్తూనే, చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించగలం" అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డితో పాటు పలువురు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 13.** కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో గ్రామ దేవతలైన పోచమ్మ ,మైసమ్మ, భూలక్ష్మి నల్ల పోచమ్మ ల వద్ద డప్పు చప్పులతో పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ని గ్రామప్రవేశం చేయించారు. శనివారం వరకు జలాధివాసంలో అమ్మవారు ఉంటారు.ఉదయం ఇందులో భాగంగా యాగ ప్రవేశం శ్రీ మహాగణాధిపతి పూజ స్వస్తి పుణ్యా వచనము కంకణా ధారణ అంకురార్పణం దశదిక్ బంధన అగ్ని ప్రతిష్టా హోమము యంత్ర పూజలు నిర్వహించారు. ఉదయం నుండే వివిధ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎల్లమ్మ ప్రతిష్టాపనతో పెంచికలపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎల్లమ్మ ప్రతిష్టాపన సందర్భంగా పెంచికలపేట గ్రామంలో బంధుమిత్రుల తో కిటకిటలాడుతోంది. ఈనెల 15 వరకు ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగుతాయి.

# గుండారం గ్రామాన్ని అభివృద్ధిలో నిలుపుదాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 13.** గుండారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుదాం అని గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు మరియు వార్డు సభ్యులు అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి గ్రామపంచాయతీ రోడ్డుకు 10 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. అలాగే అంగన్వాడి భవనానికి నాలుగు లక్షల రూపాయలు డిఎంఎఫ్టి మంజూరయ్యాయి.కాగా ఆయా పనులను కొబ్బరికాయ కొట్టి పనులను స్థానిక సర్పంచ్ పోచాలు మరియు వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలోని సమస్యలు తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్, గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్,వార్డు సభ్యులు బొడ్డు రవీందర్, గాదెలతా, రాచకొండ రజిత ,పిడుగు కవిత ,వడ్లకొండ వసంత పద్మ, పిడుగు సదయ్య, దామెర దేవయ్య,గరిగంటి కృష్ణ, మాజీ సర్పంచులు ఆకుల గట్టయ్య అడబాల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ గాదె అనురాధ, నాయకులు వడ్లకొండ శంకర్, పిడుగు సదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తెలువక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**-పోషకాహారం అందించాలి**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల అశోక్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 13 :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు? రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు.పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు,గర్భిణులు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# వాణిజ్య పన్నుల ఉద్యోగుల మేలుకోరే వ్యక్తి ఎం రఘునందన్

**చురకలు విలేఖరి కరీంనగర్, మార్చి, 13:** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉండే ఏ కమిషనర్ చేయనటువంటి పనులు ఉద్యోగుల సీనియారిటీ రోస్టర్ పాయింట్స్ ప్రమోషన్లు మరియు కొన్ని సంవత్సరాల నుండి బోధన్ చాలన్ కేసులో సస్పెండ్ అయి ఉన్న ఉద్యోగులు ఎంతోమంది కమిషనర్లకు రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు ఆర్జీలు పెట్టుకున్న సమస్య పరిష్కారం కాకపోవటంతో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నూతనముగా వాణిజ్య మరియు ఎక్సైజ్ శాఖ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు దృష్టికి ఈ సమస్య తీసుకుని వచ్చిన వెంటనే దానికి సంబంధించిన ఫైల్ ను అన్ని రకాలుగా చూసి ఇన్ని సంవత్సరాలుగా బోధన్ చాలన్ కేసులో సస్పెండ్ అయి ఉన్న అందరూ ఉద్యోగులకు తిరిగి విధులలో తీసుకోవడానికి చర్యలు చేపట్టిన రఘునందన్ రావు కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిసిటిఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో ఏ రోజు పదవి బాధ్యతలు చేపట్టినారు ఎం రఘునందన్ రావు ఆ రోజు నుండి వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు అధికారులు ప్రతి ఒక్కరు ఎంతో సంతోషముతో ఉన్నారు చెప్పలేనని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఇలాంటి కమిషనర్ ఎం రఘునందన్ రావు వాణిజ్య పన్నుల శాఖకు రావటం చాలా అదృష్టం అని ఇలాంటి అధికారిని జీవితకాలం వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఉద్యోగులు ఎప్పుడు కూడా మర్చిపోరని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు .వాణిజ్య పన్నుల కమిషనర్ ఎం రఘునందన్ రావు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఎంతోమంది వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నారు ఇలాంటి అధికారి మా వాణిజ్య పన్నుల శాఖకు రావటం మేము ఎంతో అదృష్టం కలిగిన వాళ్ళమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు .వాణిజ్య పన్నుల శాఖలో ఎంతోమంది కమిషనర్లు వచ్చిన వారి దృష్టికి ప్రతిసారి ఎన్నో సమస్యలు తీసుకొని వెళ్ళినప్పటికీ ఏ సమస్య కూడా



పరిష్కారం కాకపోయేది కానీ ఈరోజు వాణిజ్య పన్నుల శాఖలో ఉన్న అన్ని రకాల సమస్యలను తన సమస్యలు అనుకుంటూ తన కుటుంబ సభ్యులను అనుకొని వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న అధికారుల ఉద్యోగుల కిందిస్థాయి ఉద్యోగుల ప్రతి ఒక్కరి సమస్యలను ఎప్పటికీ అప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగులను సంతోషం పెట్టిస్తున్న వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు కె పేరు తక్కిందని టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు గత పది సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఏ సి టి ఓ గెజిటెడ్ హోదా ఫైల్ కదిలించి తన వద్ద నుండి లా మరియు జెఏడి అక్కడి నుండి తన వద్దకు అక్కడి నుండి ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అక్కడి నుండి తన వద్దకు ఫైల్ ను తెప్పించుకొని తన వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వద్ద నుండి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చాంబర్కు ఏ సి టి ఓ ఫైలు అక్కడ ఉంది మళ్లీ ఇక్కడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్ళినట్లయితే వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న 537 మంది ఏ సి టి ఓ లు గజిటెడ్ అయ్యే అవకాశం ఉంది ఇంత పనిచేసిన వ్యక్తి కమిషనర్ ఎం రఘునందన్ రావు కె పేరు దక్కింది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు .బోధన్ చాలన్ కేసులో సస్పెండ్ అయిన ఎంతో మంది ఉద్యోగులు ఎన్నో రకాలుగా మానసికంగా ఆర్థికంగా వారి కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలో ఉన్న అలాంటి వారికి అందరికీ నేనున్నా అని ముందుకు వచ్చి వారందరికీ తిరిగి మళ్లీ వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగాలు ఇవ్వడానికి అవకాశం వచ్చిందంటే ఆ ఘనత తెలంగాణ వాణిజ్య మరియు ఎక్సైజ్ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావుకే ఆ పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు జీవిత కాలం ఎం రఘునందన్ రావు కు రుణపడి ఉంటారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు .అన్యాయమైన ఉద్యోగులకు ఊపిరి పోసి వారికి బతికించటం అంటే చాలా న్యాయం అలాంటి అధికారి ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఎం రఘునందన్ రావు వాణిజ్య పన్నుల శాఖలో అడుగుపెట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఉద్యోగులకు ఎన్నో రకాల మేలు జరుగుతుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు కొన్ని సంవత్సరాల నుండి ప్రమోషన్లు రాక సీనియర్లు సక్రమంగా లేక రోస్టర్ పాయింట్ సక్రమంగా లేక అలాంటి అన్నిటిని ఫైళ్లను కదిలించి అందరికీ సీనియార్టీ ప్రకారం రోస్టర్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వటంలో ఎంతో చొరవ తీసుకుంటూ ఎన్నో సంవత్సరాల నుండి ఉద్యోగులు ఎదురుచూస్తున్న అలాంటి ప్రమోషన్లను ఉద్యోగులను ఇస్తూ ఉద్యోగుల గుండెల్లో చోటు సంపాదించుకున్న ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు .జీఎస్టీ లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావడంలో ఎంతో మంచి సలహాలు ఇస్తూ ఇలా కాదు ఇలా చేయండి అని జాయింట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లకు సి టి ఓ డి సి టి ఓ మరియు ఏ సి టి ఓ సలహాలు ఇస్తూ ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ రావడానికి ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి ఎం రఘునందన్ రావు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు